## క్లుప్తంగా

### ఎమ్మెల్యే బూచేపల్లిని సత్కరించిన పోశం



బూచేపల్లిని సత్కరిస్తున్న పోశం

తాళ్లూరు (దర్శి): మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీలను పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. అనుబంధ విభాగాల్లో తాళ్లూరు మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డికి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా పోశం మధుసూదన్‌రెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దర్శి మండల పార్టీ అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి పాల్గొన్నారు.

### సబ్సిడీపై పండ్ల మొక్కలు

దొనకొండ: మండలంలోని మల్లంపేట రైతులకు సబ్సిడీపై పండ్ల మొక్కలు మంజూరు చేసినట్లు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ కళ్యాణి తెలిపారు. ముగ్గురు రైతులకు 9.45 ఎకరాల్లో సాగు చేసుకునేందుకు మొక్కలు అందజేశారు. మంగళవారం దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి పాల్గొని మొక్కలు నాటారు. ఇంకా కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకుంటే పండ్ల మొక్కలు మంజూరు చేస్తామని ఏపీఓ కళ్యాణి తెలిపారు.

### అర్హులకు ఓటు హక్కు కల్పించాలి



మాట్లాడుతున్న జాన్సన్

దొనకొండ: అర్హులకు ఓటు హక్కు కల్పించాలని మంగళవారం స్థానిక విశ్వభారతి విద్యాలయంలో బీఎల్‌ఓలకు నియోజకవర్గ ఓట్ల నమోదు అధికారి ఎస్.జాన్సన్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు, విధులు, ఓటును ఎలా నమోదు చేయాలి, ఎలా తొలగించాలి తదితర విషయాలపై బీఎల్‌ఓలకు ఆయన అవగాహన కల్పించారు. బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి జాగ్రత్తగా పరిశీలించి ప్రజలతో మమేకమై వీలైనంత వరకు ఓటర్లను జాబితాలో చేర్పించాలన్నారు. తహసీల్దార్ బి.రమాదేవి పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. దర్శి ఎన్నికల డీటీ టి.దేవప్రసాద్, రిసోర్స్ పర్సన్ టి.రవిచంద్ర పాల్గొన్నారు.

### రవాణా రంగంపై చిన్నచూపు



కరపత్రాలతో ఆటో కార్మికులు

దొనకొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగంపై చిన్న చూపు చూస్తున్నాయని, దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆటో కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య కోరారు. మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆటో కార్మికులతో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులపై మోయలేని భారం తీసుకొచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం 21 తీసుకొచ్చి చలానాలు, జరిమానాలు, రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, రెన్యూవల్ చార్జీలు త్రైమాసిక పన్నుల పెంచారన్నారు. రవాణా రంగాన్ని ఐక్యంగా రక్షించుకుందామని, ఉపాధిని నిలబెట్టుకుందామని బస్టాండ్ సెంటర్‌లో ఆటో కార్మికులకు కరపత్రాలు అందజేశారు.

### రేపు గురుపౌర్ణమి వేడుకలు



చట్లమిట్లలో ముస్తాబైన సాయిబాబా మందిరం

పెద్దారవీడు: మండలంలోని చట్లమిట్లలో వెలసిన శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. ఉదయం కాగడ హారతి, గణపతి పూజతో ప్రారంభం, ప్రాతఃకాల పూజలు, పుణ్యాహవాచనం, బాబావారికి అభిషేకాది, క్షీరాభిషేకం, సహస్రనామ పుష్పార్చనలు, ప్రత్యేక పూజలు, మంత్ర పుష్ప, తీర్థప్రసాద వినియోగం తదితర పూజా కార్యక్రమాలు, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అన్నదానం నిర్వహిస్తారని పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు సాయిబాబా రథోత్సవం ఊరేగింపుతో పాటు కోలాటం ప్రదర్శన ఉంటుందని, భక్తులు విరివిగా పాల్గొని సాయిబాబా కృపకు పాత్రులు కాగలరని కోరారు.



ముండ్లమూరు: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి, జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ



దర్శి: జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి



వై.పాలెం: ఎమ్మెల్యే తాటిపర్తి క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

# మనుషుల్లో దేవుడు రాజన్న

- మహానేత వైఎస్సార్ సేవలు మరువలేనివి
- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి
- వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలు



దర్శి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి, వెంకాయమ్మ



త్రిపురాంతకం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ, వైఎస్సార్ సీపీ నేతలు

దర్శి: మనుషుల్లో దేవుడిలా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచిపోయారని దర్శి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. దర్శి నియోజకవర్గంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గడియార స్తంభం సెంటర్, వైఎస్సార్ సెంటర్‌లోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వైఎస్సార్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వెంకాయమ్మలు మాట్లాడుతూ ఆనాడు రాజన్న పాలన రామ రాజ్యంలా ఉండేదని.. గత జగనన్న పాలన కూడా రాజన్న పాలనను మైమరపించేలా ఉందని చెప్పారు. ప్రతిక్షణం ప్రజల గురించి ఆలోచన, ఆయన్ను నమ్మిన ప్రజలకు అన్నీ తానై ఆదుకున్న మహానుభావుడు రాజశేఖరరెడ్డి అని కొనియాడారు రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, వంటి పథకాలు నేటికీ కొనసాగుతున్నాయంటే వాటి సృష్టికర్త రాజశేఖర్ రెడ్డి అని చెప్పటం గర్వకారణమన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముత్తినీడి సాంబయ్య, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూడి దేవప్రసాద్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు కొల్లా ఉదయ భాస్కర్, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూదన్‌రెడ్డి, ఐవీ సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు మేడం మోహన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ మాజీ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రెడ్డి , ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి లక్ష్మీరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ షేక్ షకీల అమీన్‌బాషా, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, వైఎస్సార్ సీపీ నాయకులు గోను నారాయణరెడ్డి, వేమిరెడ్డి చెన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ కరిపిరెడ్డి సుబ్బారెడ్డి, అన్నవరపు రవి, కేసనపల్లి నాగేశ్వరరావు, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, బండి గోపాల్‌రెడ్డి, గన్నెపూడి సామ్యూల్ పాల్గొన్నారు.

**శివరాజనగర్‌లో..**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా మండలంలోని శివరాజనగర్‌లో గ్రామ పెద్దలు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంచి రూ.5 వేల విలువ చేసే నోట్ బుక్స్, పలకలు ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డికి అందజేశారు. మాజీ ఎంపీటీసీ కరిపిరెడ్డి సుబ్బారెడ్డి, బత్తుల చిన వెంకటేశ్వర్లు, దొంతా ఏడుకొండలు, కరిపిరెడ్డి రమణారెడ్డి, కలవకుంట్ల లాజర్, మల్లె వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నోటు పుస్తకాలు అందజేశారు. ఈ పాఠశాలలో విద్యార్థులు పేద వారు ఎక్కువ ఉన్నారని, ఇలాంటి విద్యార్థులకు సహాయం చేస్తే పిల్లలకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని హెచ్‌ఎం వెంకటరెడ్డి అన్నారు. ఉపాధ్యాయులు ఖాదర్ వలి, మరియమ్మ, బీబీజాన్, సుజాత, రోశయ్య, సంధ్యారాణి పాల్గొన్నారు.

**దొనకొండ:** మండలంలో వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పార్టీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో, చందవరం బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకు కట్ చేసి పంచి పెట్టారు. అన్నదానం చేశారు. రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి వైఎస్సార్ అని కృష్ణారెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, జిల్లా యాక్టివిటీ సభ్యుడు బత్తుల వెంకట సుబ్బయ్య యాదవ్, బూత్ కమిటీ కన్వీనర్ కాలూరి రమణయ్య, కర్నాటి ఆంజనేయరెడ్డి, గుంటు పోలయ్య, నూనె వెంకటరెడ్డి, భీమిని వెంకటేశ్వర్లు, విప్పర్ల సుబ్బయ్య, బాపనపల్లి శ్రీను, యద్దనపూడి జాన్‌ప్రకాష్, బండారు రాజు, తాళ్లూరి లక్ష్మి, కసిబిసి నాగరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు పత్తికొండ వెంకట సుబ్బయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినుకొండ కొండలరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామారావు, యూత్ అధ్యక్షుడు వడ్లమూడి బుజ్జి, గుంటు జాకోబు, నాగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, విప్పర్ల చిన్న మల్లయ్య, విప్పర్ల చిన్న వెంకటేశ్వర్లు, తమ్మనేని సుబ్బారెడ్డి, రహమత్‌బేగ్, పాపా, షేక్ రసూల్‌బాషా, పిక్కిలి అంకయ్య, గుంటు కొండయ్య, టి.మదన్, రామగిరి హుస్సేన్, గొంగటి పోలిరెడ్డి, రామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పెసల చిన్న నారాయణరెడ్డి, పి.మూర్తెయ్య, వడ్లమూడి ఏడుకొండలు, ఎగ్గోని కృష్ణారెడ్డి, గుడిపాటి నాసరయ్య, పులిమి శివ, కె.ప్రసాద్, చిలుకూరి నాగార్జునరెడ్డి, వై.నాగేశ్వరరావు, నూనె రవికుమార్, వల్లపునేని వీరాచారి, ఐనోలు వెంకటేశ్వర్లు, బెజవాడ ఇర్మియా పాల్గొన్నారు.

**తాళ్లూరు (దర్శి):** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అపర భగీరథుడని, ఆయన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని మండల పార్టీ అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి అన్నారు. మండల కేంద్రం తాళ్లూరులో మంగళవారం వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లంకొండవారిపాలెం, తూర్పు గంగవరంతో పాటు పలు గ్రామాల్లో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేకులు కట్ చేసి పులిహోరా పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూదన్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పులి ప్రసాద్‌రెడ్డి, ఆల్లోకం హరిబాబు, రాష్ట్ర నాయకులు ఐవీ సుబ్బారెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షుడు గువ్వల శ్రీనివాసరెడ్డి, మండల యూత్ వింగ్ అధ్యక్షుడు కొర్రపాటి విష్ణు, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు కైపు అశోక్‌రెడ్డి, మండల సోషల్ మీడియా వింగ్ అధ్యక్షుడు కొణికి గోవిందరాజ్ యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు జగన్నాథం సురేష్, బీసీ సెల్ అధ్యక్షుడు నగుళ్ల వెంకట్రావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనపర్తి ప్రభుదాస్, మాజీ జెడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు చిమట సుబ్బారావు, షేక్ వలి, కుమ్మిత జయరామిరెడ్డి, సంగు కొండారెడ్డి, కోటా కృష్ణారెడ్డి, తూము బాలకృష్ణారెడ్డి, సాయి చరణ్‌రెడ్డి, కోట మన్నేరెడ్డి, షేక్ కాలేషా వలి, కూలూరి అంజిరెడ్డి పాల్గొన్నారు.

**త్రిపురాంతకం:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. త్రిపురాంతకంలో ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసారు. పార్టీ కన్వీనర్ ఎస్. పోలిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. దూపాడులో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైద్యశాలలో పాలు, పండ్లు, పులిహోర పంపిణీ చేశారు. గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ ప్రముఖ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వెంకటలక్ష్మి, శార, సరళ, ఎస్.సుబ్బారావు, కృష్ణారెడ్డి, బి.సుబ్బారావు, వెంకటేశ్వర్లు, గాలెయ్య, గోపాల్‌రెడ్డి, భాస్కరరెడ్డి, శేఖరరెడ్డి, రోశిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శంభిరెడ్డి, మల్లికార్జున్, ముసలయ్య, రాజయ్య, గురవయ్య, కృష్ణయ్య, గురవారెడ్డి, వెంగళరెడ్డి, వెంకటరెడ్డి, సుబ్రహ్మణ్యం, ఏసేబు పాల్గొన్నారు.

**యర్రగొండపాలెం:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఏకుల ముసలారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు ర్యాలీగా వెళ్లి స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న రోగులకు, సన్‌జో మానసిక దివ్యాంగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న పాలుట్ల గిరిజనులు తమ గూడెంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ఆదిత్య విద్యా సంస్థల అధినేత సూరె రమేష్, త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, పాస్టర్ల సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు సన్నెపోగు సుందరరాజు, వివిధ విభాగాల రాష్ట్ర, జిల్లా నాయకులు కె.ఓబులరెడ్డి, ఎం.ఆదిశేషు, ఎం.బాలగురవయ్య, వై.వెంకటేశ్వరరెడ్డి, ఆర్.అరుణాబాయి, పి.రాములు నాయక్, ఎస్.వెంకటరెడ్డి, సయ్యద్ జబీవుల్లా, సింగా ప్రసాద్, పబ్బిశెట్టి శ్రీనివాసులు, ఒంగోలు సుబ్బారెడ్డి, కందుల నాగార్జునరెడ్డి, కందూరి కాశీవిశ్వనాథ్, డి.సతీష్ కుమార్, షేక్ కాశింపీరా, షేక్ ఫజుల్, డి.సుబ్బారెడ్డి, కె.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

**పుల్లలచెరువు:** అపర భగీరథుడు, ఆరోగ్యశ్రీ సృష్టికర్త దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నేటికీ పేదల హృదయాల్లో నిలిచి ఉంటారని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉడుముల అరుణమ్మ, రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ ఉపాధ్యక్షుడు బి.సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయింతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ ప్రజలకు చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని గుర్తు చేశారు. జెడ్పీటీసీ వాగ్యా నాయక్, సర్పంచ్‌లు ఎ.కోటిరెడ్డి, టి.సత్యనారాయణరెడ్డి, ఎ.రమణారెడ్డి, వెంకటరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ ఎం.సుబ్బారెడ్డి, జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ రఘు, జిల్లా యాక్టివ్ సెక్రటరీ డి.వెంకటేశ్వర్లు, వాలంటరీ వింగ్ సెక్రటరీ వాసు, నాయకులు గడ్డం సుబ్బయ్య, రోసిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, డి.కోటిరెడ్డి, ఎల్.ప్రసాద్, వీరారెడ్డి, రమణారెడ్డి, కాశయ్య, దినేష్ యాదవ్ పాల్గొన్నారు.

**కురిచేడు:** మండలంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో, ఎస్సీపాలెంలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి పులిహోర పంపిణీ చేశారు. పడమర వీరాయిపాలెం కరుణా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. గంగదొనకొండ సర్పంచ్ ఆసుపల్లి రామలక్ష్మమ్మ, చెన్నారెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. దళితవాడలో ఎంపీటీసీ గండి అంకమ్మ, జి. సంతారావు, జి.ఏసురత్నం, జి.భాస్కర్, జి. గంగయ్య, బూదాల సుబ్బయ్య, జి.వెంకటయ్యల ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి దేశం మన రాష్ట్రం వైపు చూసేలా చేసిన గొప్ప దార్శనికుడు డాక్టర్ వైఎస్సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ యన్నాబత్తుల వెంకట సుబ్బయ్య, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి షేక్ సైదా, జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, నియోజకవర్గ ఇంటలెక్చువల్ వింగ్ అధ్యక్షుడు వీరగంధం కోటయ్య, పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షుడు మేరువ సుబ్బారెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు పెండేల సాంబశివరావు, ఎంపీటీసీ వెంకట నర్సయ్య, కురిచేడు, బయ్యవరం సర్పంచ్‌లు కేసనపల్లి కృష్ణయ్య, మాలేపాటి నాగేశ్వరరావు, పార్టీ ఉపాధ్యక్షుడు ఊట్ల వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు అంకె గోపాలకృష్ణ, సారెడ్డి నాగిరెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు మునికర యోగి రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు అంకె వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేసనపల్లి నాగేశ్వరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ మహ్మద్ జానీ, సోషల్ మీడియా కన్వీనర్ కోలా సంతోష్ కుమార్, మహిళా అధ్యక్షురాలు మూలే నాగమణి, ప్రచార కమిటీ అధ్యక్షుడు ఇందూరి సుబ్బారెడ్డి పాల్గొన్నారు .

**పెద్దదోర్నాల:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నటరాజ్ సెంటర్‌లోని వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, లాలూనాయక్, వెన్నా కాశిరెడ్డి, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, చంద్రకాంత్ నాయక్, పవన్‌కుమార్, గొల్మారి రాజశేఖర్‌రెడ్డి, షేక్ షెక్షావలి, గూండారెడ్డి, రమణారెడ్డి, మాండ్ల వెంకటేశ్వర్లు, చిట్యాల వెంకటేశ్వరరెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు. మండల పరిధిలోని వై.చర్లోపల్లిలో జరిగిన కార్యక్రమంలో అల్లు రాంభూపాల్‌రెడ్డి, చిన్నదోర్నాలలో దూదేకుల ఖాసింపీరా, జంకె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

**ముండ్లమూరు (దర్శి):** మండలంలోని ముండ్లమూరు, ఉల్లగల్లు గ్రామాల్లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు దర్శి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పుట్టిన రోజు కేక్‌లు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు చేసిన సేవలు, ఆయన పథకాలు గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతా శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మేడికొండ జయంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సూదిదేవర అంజయ్య, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, రైతు సంఘు నియోజకవర్గ అధ్యక్షుడు బంకా నాగిరెడ్డి, అంబటి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా యూత్ సెక్రటరీ గర్నెపూడి ప్రసన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోపనబోయిన పెద్ద శ్రీను, ముండల సోషల్ మీడియా అధ్యక్షుడు కోట సునీల్, మండల యూత్ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు, పాల్గొన్నారు.

**పెద్దారవీడు:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మండలం పరిధిలోని పెద్దారవీడు, పుచ్చకాయలపల్లి, గొబ్బూరు, తోకపల్లి, హనుమాన్ జంక్షన్‌కుంట, సానికవరం, బదీ్వేడు, దేవరాజుగట్టు, బద్వీడుచెర్లోపల్లి, మద్దలకట్ట, తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఆయన విగ్రహాలకు పాలాభిషేకం, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అల్పాహారం, స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, సర్పంచ్ అం



తాళ్లూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పార్టీ నాయకులు



పుల్లలచెరువు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



కురిచేడు: గంగదొనకొండలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెద్దదోర్నాలలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



దొనకొండలో కేక్ కట్ చేస్తున్న కన్వీనర్, ఎంపీపీ, ఇతర నాయకులు



పెద్దారవీడు: హనుమాన్ జంక్షన్ కుంటలో..

గిరేకుల ఆదినారాయణ, పాలగిరి రామాంజనేయ రెడ్డి, గుడ్డెపోగు రమేష్, మల్లేశ్వరి, నాయకులు గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఏర్వ శేషసేనారెడ్డి, మూల సత్యం రెడ్డి, షేక్ నూర్‌అహ్మద్, దుద్దెల వెంకటేశ్వరరెడ్డి, నరాల రామచంద్రుడు, తోకల ఆవులయ్య, బట్టగిరి రమణారెడ్డి, సాంటి నాగార్జునరెడ్డి, కంచర్ల కేశయ్య, వజ్రాల ఆదిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయాలి



ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న దళిత నాయకులు

దర్శి: పాఠశాలల్లో విద్యార్థులకు మెనూను సక్రమంగా అమలు చేయాలని నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు, డప్పు కళాకారులు పోరాట సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. దర్శిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను దళిత, ప్రజా సంఘాల నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గోవింద్ ప్రసాద్, కోటేశ్వరరావులు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారని విద్యార్థులకు తగిన మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలన్నారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వంట రూము అపరిశుభ్రత లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.. విద్యార్థులకు అందించే మెనూ కూరగాయలు, కోడిగుడ్లు, సరఫరా విషయంలో దర్శి నుంచి ఏజెన్సీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ సంఘ సేవకుడు జీవీ రత్నం, దళితసేన దర్శి నియోజకవర్గ అధ్యక్షుడు గర్నెపూడి ప్రేమ్‌కుమార్, గర్నెపూడి యాకోబు పాల్గొన్నారు

### వివాదాస్పద భూమి పరిశీలన



వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్, డీఎస్పీ

పెద్దదోర్నాల: నేషనల్ హైవేకు సంబంధించి చిన్నదోర్నాల అడ్డరోడ్డు వద్ద ఉన్న వివాదాస్పద స్థలాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పెద్దదోర్నాల, కుంట నేషనల్ హైవే 765కు సంబంధించి మండలంలో విస్తరణ పనులు జరుగుతున్నాయి. గుంటూరు రోడ్డులో చిన్నదోర్నాల అడ్డరోడ్డు వద్ద కొంత భూమి వివాదంలో ఉంది. ఆ భూమిని రోడ్డు విస్తరణలో కలిపేందుకు రైతు నాగెళ్ల వెంకట నారాయణ అంగీకరించని నేపథ్యంలో అధికారులు ఆ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు వెంకట నారాయణతో మాట్లాడారు. తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు సంబంధించి రైతుకు అందాల్సిన నష్టపరిహారం అందిందని చెప్పారు. ఎక్కువ నష్ట పరిహారం కోసం రైతు ఆర్బిట్రేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. డీఎస్పీ నాగరాజు, సీఐ ప్రభాకరరావు, తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎస్సై మహేష్, గుత్తేదారుడు రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

### పత్తిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

కురిచేడు: పత్తి పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కె.బాలాజీనాయక్ సూచించారు. మండలంలోని దేకనకొండ, పెద్దవరం గ్రామాల్లో సాగు చేసిన పత్తి, బొప్పాయి పంటలను ఆయన వ్యవసాయాధికారి సంపత్‌కుమార్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం పత్తి పంటలో పచ్చ దోమను గమనించినట్లు తెలిపారు. పచ్చ దోమ పిల్ల, పెద్ద పురుగులు గుంపులు గుంపులుగా ఆకు భాగం నుంచి రసాన్ని పీల్చడంతో ఆకు ముడుచుకొని క్రమేపీ లేత పసుపు రంగుకు మారి మొక్కలు గిడస బారతాయని తెలిపారు, ఉధృతి ఎక్కువైనప్పుడు ఆకు అంచుల నుంచి ఎర్రగా మారుతాయని తెలిపారు. దీని నివారణకు కాండానికి మందు పూసే పద్ధతి ద్వారా తక్కువ ఖర్చుతో సమర్థవంతంగా రసం పీల్చే పురుగులను నివారించవచ్చునని వివరించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లా నోటిఫైడ్ పంటలుగా వరి, కంది సజ్జ, ఎండు మిరప, మినుము, నువ్వులు, పత్తి పంటలు ఎంపికైనట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అమరుద్దీన్, సౌమ్య పాల్గొన్నారు.